# వ్యభిచారం

కపర్ది



**కి**టికీలోంచి వీధిలోకి చూస్తున్నది పార్వతి. రోజూ కనబడే దృశ్యమే అయినా తప్పదు. ఇంతకంటే పొద్దుపోయే మార్గమే లేదు. తెల్లవారి లేచినప్పటి నుంచి ఆయనను ఆఫీసుకు పంపడమే ధ్యేయంగా ఉరుకులు పరుగులుగా పనిచేసి అలసిపోయే తనకు 9.30 నుంచీ పెద్ద బ్రేకు. అరగంటలో ఆ అలసటా తీరిపోతే ఇలా కిటికీ దగ్గర కాలక్షేపం. ఎవరో రచయిత్రి చెప్పినట్టు తాను బతుకును బతుకుతున్నట్టు కాక బతుకు ఈడుస్తున్నట్టనిపిస్తుంది. తనకొక్కదానికే ఇలానా? లేక ఎవరికైనా ఇంతేనా? అందరూ ఏం చేస్తుంటారో? తన స్నేహితురాలు అరుణ అయితే భర్త ఆఫీసుకు వెళ్ళినప్పటి నుంచి ఆయన తలపుల్లోనే గడుపుతుందట. అక్కడే తనకూ ఇతరులకూ తేడా. తన భర్తను తలచుకుంటూ ఉండడానికి తనకాయన పంచి ఇచ్చే ప్రేమామృతం ఏముంది? నిజానికి పెళ్ళయిన ఈ వెల రోజుల్లో తను ఆయన ఒక్కమాట కూడా మాట్లాడుకోవడంలేదంటే అది రికార్డేమో!

ఎందుకు ఇలా జరిగింది? ఎందుకు తను ఇలా స్వంత శరీరంలోనే కాందిశీకురాలిగా బతకాల్సి వచ్చింది? నాన్నగారి వ్యాపారం దెబ్బతినడమేమిటి? అప్పుడే ఈ సంబంధం రావడమేమిటి? ఉరేసుకుంటానని బెదిరించి నాన్నగారు ఈ భగ్న ప్రేమికుడితో తనను పెళ్ళికి ఒప్పించడమేమిటి?

హడావిడిగా క్షణాల మీద ముఖ్యమైన బంధువులైనా సరిగా కలవకుండా అంతా జరిగిపోయింది. ఇప్పుడంతా బాగానే ఉంది. తన భారం దించుకున్న సంతోషంతో తల్లిదండ్రులు సంతోషంగా ఉన్నారు. ఇక తను ఔను తనకు మాత్రమేమైంది. వేళకు తిండీ, నిద్రా ఈ లోకంలో ఈ రెండూ దొరకని వాళ్ళెంతమంది లేరు...?

పార్వతి ఆలోచనలకు అడ్డుకట్ట వేస్తూ కాలింగ్ బెల్ మోగింది. ఎవరై ఉంటారని ఆలోచిస్తూనే వెళ్ళి తలుపుతీసింది. జీన్స్ ప్యాంట్, టీ-షర్ట్ ... ఎవరివి సింధూ.... తన సింధూ... సంతోషం పట్టలేక 'సింధూ' అంది ఆనందంగా. "ఏమే పెళ్ళి చేసుకున్నావటగా!"

చేతిలో బ్యాగ్ గిరగిరా తిప్పుతూ తీక్షణంగా అడిగింది సింధూ.

* * *

ఒక్కసారి ముఖమంతా మ్లానమైంది పార్వతికి. "లోపలికి రా" అంది, "వస్తాన్లే రాకేం చేస్తాను... పెళ్ళికెలాగూ పిలుపు లేదు" నిష్ఠూరంగా అంటూ లోపలికి వచ్చింది సింధూ. రాగానే ఒక్కసారి పార్వతిని గట్టిగా కౌగిలించుకుని అమాంతం ఎత్తుకుని తిప్పి నేలకు దించుతూ చెవుల్లో కంగ్రాట్స్ అని అరిచింది.

"ఏంటే! ఇది చిన్నపిల్లలా!" అంది పార్వతి.

"ఔన్లేమ్మా నిన్నమొన్నటి దాకా నీవూ చిన్నపిల్లవే. ఇప్పుడు ఒక్కసారిగా పెద్దదానివై పోయి మిసెస్ మధుసూదనరావు అయి పోయావు" పార్వతి ముఖ కవళికలను ఒక కంట కనిపెడుతూ అంది సింధూ.

ఆమె చూపులో చూపు కలవకుండా తప్పించుకుంటూ "ఇంతకూ ఎక్కడి నుండి రావడం? స్నానం అదీ చేశావా?..." పార్వతి మాట పూర్తి కాకుండానే పార్వతిని గట్టిగా పట్టుకుని అడిగింది సింధూ.

"నిజం చెప్పవే నీకిదంతా విచిత్రంగా లేదూ?".

"ఏదే"

"హఠాత్తుగా నీవు ఇలా గృహిణివైపోయి నాకు అతిథి మర్యాదలు చేయడం".

"వింతగానే ఉంది కానీ నా ప్రశ్నకు జవాబు చెప్పు".

"చెప్తాను తల్లీ చెప్తాను. రెండు రోజుల క్రితం హఠాత్తుగా నాన్నగారి ఉత్తరం వచ్చింది. వెంటనే ఆశ్చర్యాన్ని తట్టుకోలేక ప్రాజెక్ట్ రిపోర్ట్ సబ్‌మిట్ చేయాల్సి ఉన్నా లెక్క చేయకుండా రైలెక్కేశాను. అమ్మా నాన్నలను కలిసి నిన్ననే బయల్దేరి ఇలా మీ ఊరు వచ్చేశాను".

"అదేంటే! అమ్మ అంత త్వరగా వదిలిందా నిన్ను?"

"అమ్మే స్పెషల్‌గా నిన్ను చూసి రమ్మని పంపించిందే పిచ్చిమొద్దూ"

"ఓహో తన కాపురం ఎలా ఉందో ఆరా తీయమని పంపిందన్న మాట. తనెలా ఉన్నా ఇప్పుడు చాలా బాగా ఉన్నట్టు నటించాలి కాబోలు. అనవసరంగా ఈ వయసులో వాళ్ళను కూడా బాధపెట్టాలి. లేకుంటే..."

"ఒసేవ్ ... ఒసేవ్... చాలా అన్యాయమే ఇది. నన్నెదురుగా పెట్టుకుని మీ వారి ఊహల్లోకి జారిపోవడం".

"సంతోషించాం గానీ ఇక స్నానానికి తగలడు. భోజనం చేస్తూ మాట్లాడుకుందాం."

"అవునూ బావగారు ఎప్పుడొస్తారు? చూసి ఈ రోజే చెక్కేస్తాను"

"అప్పుడే వెళ్ళిపోవాలా?" కన్నీళ్ళ పర్యంతమవుతున్న అక్కను చూసి తన కళ్ళూ చెమరుస్తుంటే...

"ఓ.కే.... ఓ.కే... ఏడవద్దు. రేప్పొద్దునే వెళ్తాలే..." అంటూ బాత్‌రూమ్‌లోకి వెళ్ళింది సింధు.

* * *

"హల్లో బావగారూ! నా పేరు సింధు. తిరుపతిలో ఇంజనీరింగ్ చదువుతున్నాను. మీరు మా అక్క విరహాన్ని తట్టుకోలేక వెంటనే పెళ్ళి జరిగిపోవాలనడంతో నాకు కనీసం పెళ్ళి పత్రిక కూడా పంపకుండా పెళ్ళి చేసేసుకుంది మా అక్క.

బహుశా నేనని జీవిని ఒకదాన్నున్నట్టు కూడా మీకు ఇప్పటిదాకా తెలియకపోవచ్చు." వచ్చీ రాగానే వాకిట్లోనే నిలబెట్టి చెయ్యి పట్టుకుని గలగలా మాట్లాడేస్తున్న సింధును చూసి తెల్లబోయాడు మధుసూదనరావు.

"ఏంటి ఈ పిల్ల పిచ్చి" అనుకుంది పార్వతి. ఎదుటివారి మూడ్ ఎలా ఉందో తెలుసుకోకుండా తన ధోరణే తనది. తనకైతే చిన్న పిల్లలాగానే కనిపిస్తుందిగానీ మరి ఆ మానవునికి ఏమనిపిస్తోందో"

"నిజంగానే నాకో మరదలున్నట్లు నాకిప్పుడే తెలిసింది" అంటున్నాడు మధుసూదనరావు.

"హు! అసలు భార్య ఒకతె ఉన్నట్టు ఎప్పటికైనా తెలుస్తోందా?" నిట్టూర్చింది పార్వతి.

"అనుకున్నాను బావగారూ... అనుకున్నాను. ఇంతవరకు మా అక్కకు నా గురించి మీకు చెప్పడానికి టైమే దొరికి ఉండదని. నాక్కాస్త మాటలెక్కువ. నేనెక్కడ మీ లేత కొబ్బరిలాంటి మెదడును నమిలేస్తానో అని అది తెగ భయపడిపోతూంది. ఏం పరవాలేదు. మీరు వెళ్ళి కాస్త ముఖం కడుక్కుని రండి. ఈ నెల రోజుల మాటలూ ఒక్క గంటలోనే కాంపెన్సేట్ చేస్తాను".

"ఇదిగో ఇప్పుడే వస్తున్నా. మాటల విషయంలో నాకూ ఎస్.ఎమ్.జి. అంటే సుత్తి మాస్టర్ జనరల్ అని బిరుదుందిలే..."

"అయితే ఇంకేం! ఇంక ఈ రోజంతా అక్కకు ఒక్క మాట కూడా మాట్లాడేందుకు అవకాశం ఇవ్వట్లేదు మనం".

"రోజా అయినా అంతే కదా! అసలు

## పూజ ఎందుకు చేస్తారు?

హిందూ సాంప్రదాయ ప్రకారం పూజ అన్నది చాలా ముఖ్యమైనది. అసలు పూజ ఎందుకు చేస్తారు? దీనివల్ల ప్రయోజనం ఏమిటి? అన్న ప్రశ్న కొందరికి పూజ చేస్తున్న సమయంలో తలెత్త వచ్చు. అయితే పూజ చెయ్యడం వల్ల చాలా ఉపయోగాలున్నాయి. దేవుణ్ని ప్రసన్నం చేసు కోవడం కోసమే పూజ చేస్తామని భక్తులు అంటూ ఉంటారు. అది నిజమే అయినా పూజ వల్ల మరెన్నో ప్రయోజనా లున్నాయి.



పూజ మనిషిని సరైన మార్గంలో నడిపించడానికి, మనలోని చెడును తొలగించి దేవుడిపై భక్తిని పెంపొందించడానికి తోడ్పడుతుంది. దేవుడికి కోపం వస్తుందన్న భయంతో మనం తప్పులు చేయడానికి భయపడుతుంటాము. అందువల్ల మన జీవితం సక్రమమైన మార్గంలోనే నడుస్తుంది. పూజ సమయంలో దేవుడిపై భక్తి, ఏకాగ్రత తప్పకుండా అవసరం. హడావుడిగా పూజ చేసేసి పనైపోయింది అనుకుంటే పొరపాటు. అలాగే ఎలాంటి ఆడం బరాలకు పోకుండా కేవలం తమ భక్తిని చాటుకోవడానికి ఇత రులు ముందు ప్రదర్శ నలు ఇవ్వకుండా స్వామిపై భక్తికి ప్రాధాన్యతను ఇచ్చిన నాడు పూజాఫలం తప్పక దక్కుతుంది. నిష్కల్మషమైన మనసుతో చేసే పూజతో ఇష్టదైవం కరుణాకటాక్షాలను సంపూర్ణంగా పొందవచ్చు.

\- ఎస్.ఎల్.బి

శ్రీవారు ఇన్ని మాటలు మాట్లాడగలరని తనకు ఇప్పుడే తెలుస్తోంది" వంటింట్లోకి వెళ్ళిపోయింది పార్వతి.

వంట చేస్తున్నంత సేపూ వాళ్ళ మాటలు నవ్వులూ వినిపిస్తూనే ఉన్నాయి. వంట అయిన తర్వాత వెళ్తే మొహం గంటు పెట్టుకుని "రేపే వెళ్ళిపోవాలా" అంటున్నాడు మొగుడు. "ఒక్క గంటలోనే అంత ప్రభావితుడై పోయాడన్న మాట!"

"తప్పదు బావగారూ! ప్రాజెక్ట్ వర్క్ సబ్‌మిట్ చేయాలి. ఏదో మా అక్కగారి భర్తగారు ఎలా ఉంటారన్న ఉత్కంఠ నిలవనీయకపోతే ఇలా వచ్చేశాను. అయినా ఇంకో నెల ఆగండి. సెలవులంతా ఇక్కడే తిష్ట వేస్తాను" అంటోన్న సింధు మాటలకు మొగుడి మొహం ఎలా విప్పారుతుందో చూడాలని ఉన్నా అణుచుకుని వెళ్ళిపోయింది పార్వతి.

* * *

రాత్రి భోజనలయ్యాక తనకు హాల్‌లో పక్క ఏర్పాటు చేసి బెడ్‌రూమ్‌లోకి మంచినీళ్ళు తీసుకెళ్తున్న అక్కను క్రీగంట చూసింది సింధు. తన కాపురం ఎలా ఉందో తెలుసుకోవటానికి విశ్వప్రయత్నాలు చేస్తున్న సింధును చూసి నిట్టూర్చింది పార్వతి. "సిందూ! ఇది బెడ్‌లైట్. కావాలసివస్తే వేసుకో. ఇక పడుకో..." అని చెప్పి బెడ్ రూమ్‌లోకి వెళ్ళి తలుపులు మూసేసింది. మంచినీళ్ళు కిటికీలో పెట్టి డబుల్ కాట్ మీద ఒక పక్కగా పడుకుంది.

ఉన్నట్టుండి మీద చెయ్యి పడడంతో చటుక్కున కళ్ళు తెరిచి చూసింది. ఏదో అద్భుతం జరిగినట్టు ఆశ్చర్యంతో నిశ్చేష్టు రాలైంది. మహా రాజరాజశ్రీ భర్తగారు రతి క్రీడాసక్తులై కాబోలు తనకు దగ్గరగా జరుగుతున్నారు. ఎన్నడూ లేనిది ఈయనికీ బుద్ధి ఎలా పుట్టిందబ్బా! హఠాత్తుగా తన మీద ప్రేమ ముంచుకొచ్చిందనిగానీ తన అందం అతన్ని కదిలించిందనిగానీ పొరపాటున కూడా అనుకోదు తను. పాత ప్రేయసిని మరచి కొత్త జీవితం ప్రారంభించాలనుకుంటున్నాడా? తన శరీరం మీద చురుగ్గా కదులుతున్న అతని చేతులను గమనిస్తూ తీవ్రంగా ఆలోచిస్తోంది.... చటుక్కున ఎవరో ముఖం మీద కొట్టినట్లు ఆమెకు అసలు కారణం స్ఫురించింది. అదన్న మాట... ఈయనగారు సింధు చేత రెచ్చగొట్టబడ్డారు. ఆ పిల్ల దుస్తులూ, కలుపుగోలుతనం, అందం ఇవన్నీ కలిసి ఈయనగారి పుంసత్వాన్ని నిద్రలేపాయి. ఇప్పుడు ఈయనకు అర్జెంటుగా ఒక స్త్రీ కావాలి. ఆ స్త్రీ తానంత వరకూ మాట్లాడి ఎరుగని భార్యే అయినా పరవాలేదు. అవసరానికి సర్దుకుంటాడు. ఆ స్త్రీలో సింధును ఊహించుకుంటూ ఛీ.... ఇది నిఖార్సయిన మానసిక వ్యభిచారం. ఇది తను ఒప్పుకోదు గాక ఒప్పుకోదు. తీవ్రంగా ప్రతిఘటించబోయింది పార్వతి. కానీ అందుకు ఆమె దేహం సహకరించడం లేదు. ఎదురు తిరిగి ఇంకా మధుసూదనరావుకే సహకరిస్తోంది. ఎన్నాళ్ళనుండో దీనికోసమే ఎదురు చూస్తున్నట్లు ఆమె శరీరం పువ్వులా విచ్చుకుంటోంది. ఆమెలోని అణువణువూ పురుష స్పర్శ కోసం గంగవెర్రులెత్తుతోంది. మనసు మాత్రం తీవ్రంగా ఆలోచిస్తోంది. ఏమిటి తను ఇలా అయిపోతోందేమిటి? ఇప్పుడు తన శరీరంతోనే యుద్ధం చేయాల్సి వస్తోందేమిటి?

ఆమె ఆలోచనలతో తనకు పని లేనట్లుగా ఆమెను పూర్తిగా ఆక్రమించుకుని దేనికోసమో వెదుక్కుంటున్నాడు మధుసూదనరావు.


తనలోని మృగాన్ని సంతృప్తి పరచి నిశ్చింతగా నిద్రపోతున్న మధుసూదనరావును చూసింది పార్వతి. ఒక్కసారిగా ఆమెలో దుఃఖం పొంగుకొచ్చింది. మరదలిని తనలో ఊహించు కున్న ఇతనిది మానసిక వ్యభిచారమా? లేక అలా ఊహించుకుంటున్నాడని తెలిసినా తనలోని స్త్రీత్వం గుర్తింపబడినందుకే సంతృప్తి చెందిన తనదా?


నిశ్శబ్దంగా కుళ్ళి కుళ్ళి ఏడుస్తోంది పార్వతి.

❀

### లారాదత్తా విజృంభణ

అలనామణి లారాదత్తా సౌందర్యారాధకులకు మరోసారి కనువిందు చేయనుందట! రాజ్‌కుమార్ సంతోషి తీస్తున్న సినిమాలో ఓ స్పెషల్ సాంగ్‌లో గరమ్ గరమ్‌గా కనిపించబోతోంది భామ. మేమిన్న మాట నిజమేనా లారా! అనడిగితే "అందాజ్ సినిమాలో నా అందాన్ని చూసి మెచ్చుకున్న అభిమానులు ఈ పాటలో నన్ను చూసి పిచ్చివాళ్ళయిపోవడం ఖాయ"మంటూ విరగబడి నవ్వింది.





### కరీనా స్థానంలో ఐశ్వర్యారాయ్

కులుకులాడి కరీనా జాతకం బావున్నట్టా? బాగా లేనట్టా? అని బాలీవుడ్ జనాలు సందేహం వ్యక్తం చేస్తున్నారు. పెళ్ళవుతుంది కాబట్టి ఆమే స్వయంగా సినిమాలు వదులుకుంటోంది అని నమ్ముతున్నవాళ్ళంతా ఆమె జాతకం బావున్నట్లేననుకుంటున్నారు. అయితే నిర్మాతలే కొన్ని కారణాల వల్ల ఆమెని తీసేస్తున్నారని నమ్ముతున్నవాళ్ళంతా ఆమె జాతకం బాలేదని వాదిస్తున్నారు. కరీనా జాతకం ఎలా వున్నా, ఐశ్వర్యారాయ్ జాతకం మహాబాగా ఉందనీ వాళ్ళు వాదిస్తున్నారు. ఎందుకంటే ఇప్పటివరకూ కరీనాను తొలగించిన రెండు సినిమా ల్లోనూ ఐశ్వర్యారాయ్‌ను పెట్టుకున్నారట.